

# కానుక

శాలివాహన

'నా ధర్మాన్ని నేను నెరవేర్చాను' అంటున్నట్లు రైలు నాంపల్లి స్టేషన్‌లో ఆగింది.

అలసిపోయిన పాంథుడు ఉస్సురన్నట్లు ఇంజను బుస్సుమంటూ ఆవిరిని వదుల్తోంది.

తెల్లటి నీటియావిరి ప్లాట్‌ఫారమంతా కలయతిరుగుతోంది. వాతావరణమంతా బొగ్గు వాసనతో నిండిపోయింది.

నాంపల్లి స్టేషన్ నాకేం క్రొత్తకాదు. ఉద్యోగాన్వేషణలో మొట్టమొదటిసారిగా నేను కాలు పెట్టిందక్కడే. ఉద్యోగిన్నై ఊరూరూ తిరుగుతున్నా, అప్పుడప్పుడూ ఆఫీసు పని మీద ప్రభుత్వంవారి భత్యంపై హైద్రాబాదు వెళ్తూనే వుంటాను. వెళ్ళినప్పుడల్లా స్టేషన్‌లో దిగగానే స్టేషన్‌ను ప్లాట్‌ఫారంపైని ప్రతి భాగాన్ని పరిశీలిస్తున్నట్టు కలియతిరగటం నాకు అలవాటు.

కాని, ఈసారి రైలు దిగి అక్కడే నిలబడిపోయాను. ఏదో తెలియని పెద్దతనమూ, ఎందుకో తెలియని హుందాతనమూ నాలో చోటుచేసుకున్నట్లు అన్పించింది.

నాకు అభిముఖంగా నడిచివస్తున్న రాంబాబును చూసి నా కళ్ళు ఆనందంతో వెలిగాయి.

''బాబాయ్!'' అంటూ రాంబాబు నన్ను చుట్టేశాడు. అతని బాహువుల్లో నా లావుపాటి శరీరం క్షణంసేపు నలిగిపోయింది. అతని పరిష్వంగం వెదజల్లే ఆప్యాయత, ఆనందం నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి.

రాంబాబు వెంటనే విడివడి, ఏదో స్ఫురించినవాడిలా ''పిన్నిని తీసుకరాలేదేం బాబాయ్'' అన్నాడు నిష్ఠూరంగా చూస్తూ.

''ఆవిడ ఆరోగ్యం ఏమంత బాగో లేదురా ... అందుకని...''

''నన్ను చాలా డిజపాయింట్ చేశావ్ బాబాయ్'' అంటూ చేతిలోని సూట్‌కేస్‌ను తీసుకున్నాడు.

నేను హుందాగా అతని వెంట నడిచాను. స్టేషన్ బయటకు రాగానే 'టాక్సీ' అంటూ పిలిచాడు రాంబాబు.

టాక్సీ వేగంగా వెళ్తోంది. అంతకంటే వేగంగా నా మనస్సు గతంలోకి పరుగు తీసింది. పదేళ్ల క్రితం...

ఒక రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో మా యింటి తలుపు తట్టేడు రాంబాబు. తలుపుతీసి చూసిన నాకు రాంబాబు రూపం ఆశ్చర్యాన్ని కలిగించింది. బాగా అలసిపోయి ఉన్నాడు. తొడుక్కున్న చొక్కా చెమటతో తడిసింది. చెప్పులులేని అతని కాళ్ళు మట్టికొట్టుకుని తెల్లని తొడుగు తొడిగినట్లుగా వున్నాయి.

నింపాదిగా అడగ్గా తెలిసింది, రాంబాబు ఇంట్లో పోట్లాడి వచ్చాడని. తండ్రి కాలేజీ చదువు చెప్పించనన్నాడట.

కావటానికి రాంబాబు నా అన్న కొడుకే. ఉమ్మడి కుటుంబంలోనివాడే. అయితే ఉమ్మడి కుటుంబాలలో సహజంగా తలెత్తే కలతలమూలంగా ఇటీవల రాకపోకలు తగ్గటమే కాకుండా మాలో మాకు ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా ఆగిపోయాయి.

గ్లాస్ ప్లేటు సామాను. మరో ప్రక్క చిన్న ఫ్రిజ్

"అదిగో అది కిచెన్..."

కిచెన్ అనబడే ఆ గదిలో ఎత్తుగా అరుగు, అరుగుమీద గాస్ స్టవ్. రెండు వైపులా వున్న అల్మరాలలో నీట్‌గా ఎర్పిన పాత్ర సామాను ఊరగాయ జాడీలు, పప్పు డబ్బాలు...

"ఇది మా బెడ్‌రూం." లక్ష్మి ముసి ముసిగా నవ్వింది. ఆమె కళ్లలో సిగ్గు దొంతరలు ... అక్కడ నాకు కన్పించినవి డబుల్ కాట్, వాటిమీద డన్‌లప్ పరుపులు, పైన సీలింగ్ ఫేన్, గోడలకు ఖజురాహో శిల్పాల ఫోటోలు. ఒక ప్రక్కగా గాద్రెజ్ బీరువా, మరో ప్రక్కగా చెక్కబీరువా.

లక్ష్మి చెక్కబీరువా తెరిచింది. అందులో రెండు అరలనిండా పిల్లల ఆటవస్తువులు. ఎన్నిరకాలో! వాటిని చూస్తూనే కవిత వాటి మీదకు ఎగబడింది.

"ఇప్పుడుకాదమ్మా, తర్వాత ఆడు కుందువుగాని" అంటూ కవితను నాదగ్గర్నుండి తీసుకుంది లక్ష్మి.

తిరిగి డ్రాయింగ్‌రూంలో కొచ్చి వాలుకుర్చీలో మేను వాల్చాను. లక్ష్మి సీలింగ్ ఫేన్ ఆన్‌చేసింది. ఫేను గాలికి బల్లపై వున్న కొండపల్లి కీలుబొమ్మ వయ్యారంగా వూగుతోంది. బొమ్మ ప్రక్కనేవున్న రేడియో — కం — టేప్ రికార్డర్‌లోని టేప్‌ను ఆన్‌చేసి వంటింటి వైపు నడిచింది లక్ష్మి.

చిట్టిబాబు వీణానాదం మధురంగా వీనులకు సోకుతోంటే ఫేను గాలి చల్లగా మేనును స్పృశిస్తుంటే రాత్రంతా రైల్లో నిద్రలేదనే విషయం జ్ఞప్తికొచ్చింది నా మనస్సుకు

నిద్రలేచేసరికి పన్నెండైంది. ఎప్పుడొచ్చాడో రాంబాబు, డైనింగ్ హాల్లో కూర్చుని లక్ష్మికి కబుర్లు చెప్తున్నాడు. లక్ష్మి అదేపనిగా నవ్వుతోంది.

ఆ గుసగుసలు, నవ్వుల కిలకిలలు వింటుంటే ప్రేమించి పెళ్లి చేసుకోవడం లోని మధురిమ ఇదేనేమోననిపించింది నాకు.

నేను నిద్రలేచినట్లు వారికి తెలిసేలా పెద్దగా ఆవులించాను.

"లేచావా బాబాయ్! భోంచేద్దామా?"

బాత్‌రూంకు వెళ్లొచ్చి భోజనానికి కూర్చున్నాను. విస్తరి చుట్టూ ఏడెనిమిది



'అమ్మ ఎవరికైనా అమ్మ'లో శ్రీప్రియ

## కానుక

[ 25వ పేజీ తరువాయి ]

గిన్నెలు. వాటినిండా స్వీట్స్, కూరలు, పప్పు, సాంబారు, చారు; విస్తరిలో పులిహోర, వడియాలు, అప్పడం ...

"ఒరేయ్ రాముడూ, కవిత పుట్టినరోజు ఇవాళేనా ?"

"రేపు."

"మరి ఇవాళ ఈ ఆర్భాటమేమిట్రా." వడ్డించిన పదార్థాలవైపు చూస్తూ అడిగేను.

"ఆర్భాటమేంవుంది బాబాయ్ ! రాకరాక వచ్చిన చీఫ్ గెస్టువికదా మరి ?"

"ఇదంతా చూస్తుంటే రేపు ఇంకా ఆర్భాటం చేసేలావున్నావ్. ఇలా దుబారా చేస్తే ఎలా ?"

"వండర్! బాబాయ్, నువ్వేనా మాట్లాడుతున్నది ? నీ అలవాట్లు నాకు తెలియవా ? సంక్రాంతి పండుగ రోజు రెండో స్వీట్ చేయలేదని పిన్నిని కేకలేయడం, పూర్ణం సరిగా తడిసేట్లుగా బొబ్బట్లపై నేయ పోయలేదని ప్లేట్ అవతలకి నెట్టడం, నీతోపాటు అందరికీ సక్రమంగా జరిగేలా చూసే నీ సమతాదృష్టి — వీటితో పోలిస్తే ఇక్కడ మేంచేసింది చాలా అల్పం బాబాయ్!" రాంబాబులో ఆ జ్ఞాపకాలు ఇంకా ఎంత స్పష్టంగా ఉన్నాయి !

"అత్తయ్య చేసిన బొబ్బట్లు తినాలని వుంది మావయ్యా!"

"అలాగేనమ్మా. ఒరే రావుడూ, కవితను తీసుకుని మీరిద్దరూ ఉగాదికి అక్కడికి వచ్చేసేయండి... కాని, నాకో భయం లక్ష్మి! మీ అత్తయ్య బొబ్బట్లు చేయడంలోనే కాదు, పోట్లాడటంలోకూడా ఆరితేరిన ఘటం. ఆవిడ పెట్టే కోడరికం నీవు తట్టుకోగలవా అని."

"ఏమిటి మావయ్యా, అత్తయ్యను సూర్యకాంతంలా చిత్రిస్తున్నారు, ఆవిడ ఎంతో మంచిదైతేను ?" చిరుకోపంతో నావైపు చూసింది లక్ష్మి.

"నీకెలా తెలుసు? రావుడు చెప్పేడా?"

"నాకెవరూ చెప్పలేదు. మనిషిని ఆమాత్రం అంచనా వేయలేననుకున్నారా నేను ?"

నాకు ఆశ్చర్యంగా వుంది. తాను చూడలేదు, భర్త చెప్పగా వినలేదు. మరి ఎక్కడో వున్న రాజ్యంను సరిగా ఎలా అంచనా కట్టింది ?

పాపం, రాజ్యం ఎన్నో ప్రయత్నాలు చేసుకుంది; హైద్రాబాదు వచ్చి కోడల్ని, మనుమరాలిని చూడాలని.

అనుకోని అతిథిలా అప్పుడప్పుడూ వచ్చే ఆయాసం, దగ్గు రాకుండా వుంటే ఈ రోజు తాను ఇక్కడ వుండి కోడలితో సరస సంభాషణలు చేస్తుండేది. స్వయంగా కొనితెచ్చిన బంగారు గొలుసును మనుమరాలి మెడలో అలంకరించి మురిసిపోయేది. తీవ్రంగా వచ్చిన దగ్గు, ఆయాసం అన్నిటికీ ఆటంకాలైనాయి. దగ్గరుండి చేయించుదామనుకున్న గొలుసును వ్యవధిలేక "అక్కడే

కొని పిల్లకిచ్చిరండి'' అని నాకు పురమాయించి పంపింది.

కాని ... కాని ... రాంబాబు వెయ్యి రూపాయలు తీసుకున్నాడు. వాడు తిరిగి ఇచ్చేదెప్పుడో, నేను గొలుసు కొనేదెప్పుడో! డబ్బు ఇవ్వమని నేనెలా అడిగేది రాంబాబును? ఏ అవసరానికి వాడుకున్నాడో! బాకీ తీర్చమన్నట్లుగా ఎలా అడగటం?

ఎంతో మధనపడినమీదట వాడుగా ఇచ్చేవరకూ రాంబాబును వెయ్యిరూపాయల సంగతి అడగకూడదని నిర్ణయించుకున్నాను.

మర్నాడే కవిత పుట్టినరోజు. ఉదయమే తలంటి, స్నానంచేయించి కూతురికి కొత్త గౌను తొడిగింది లక్ష్మి. కవితచేత నాకు నమస్కరింపజేసి ఆశీస్సులిప్పించింది.

సాయంత్రం వాళ్ల ఆఫీసు మిత్రులంతా వచ్చారు. అందరికీ స్నాక్స్, టీ యిచ్చారు రాంబాబు దంపతులు. అందరినీ పేరు పేరునా పలుకరించి అతిథి మర్యాదలు జరుపుతుంటే వచ్చినవారందరూ సంతసించి తాము తెచ్చిన కానుకలను కవిత కిచ్చి వెళ్లిపోయారు.

స్నాక్సే పెట్టేరని, స్వీట్లు హాటు దండిగా పెట్టలేదని కొరవగా తలపోసింది నేనొక్కడ్నేనేమో.

ఆ మర్నాడు రాంబాబు ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌కు వెళ్దామని ప్రోగ్రాం వేశాడు. అందరం బయల్దేరాం. ఐదింటికి వెళ్లిన మేము రాత్రి పదిగంటలవరకూ తిరుగుతూనే వున్నాం. కన్పించిన ప్రతి స్టాల్ దగ్గరా ఆగి అక్కడవున్న వస్తువుల వివరాలను అడిగి తెలుసుకుంటూ కాంటీన్‌లో స్వీట్స్ తింటూ టీలు త్రాగుతూ, పిల్లల రైలు ఎక్కి తిరుగుతూ, ఫొటోలు తీయించుకుంటూ ఆనందంగా గడిపేము. అయితే అడుగడుగునా నాకు మనసులో బాధగానే వుంది. తెల్లవారితే ఊరికి వెళ్లిపోవాలి. ఇంతవరకూ రాంబాబు డబ్బు ప్రసక్తి తేలేదు. వాడు డబ్బు ఇచ్చేదెప్పుడు, నేను నగ కొనేదెప్పుడు, కవితకు అలంకరింపచేసేదెప్పుడు?

నగ సంగతి అలావుంచి చిన్న ఆటబొమ్మ కొనిద్దామన్నా పర్సులో డబ్బు లేదు, వున్న ముప్పై చార్జీలకు జాగ్రత్తచేయగా.

ఇంత దూరం నుండి కవిత పుట్టినరోజు అంటూ వచ్చి పిల్లకు ఏ కానుకా ఇవ్వకుండా వెళ్తే ఎలా? వాళ్లు ఏదో అనుకుంటారని

# కానుక

కాదు, ఇలా జరిగిందని తెలిసి మనుమరాలికి ఏమీ యివ్వలేకపోయినందుకు రాజ్యం ఎంత బాధపడుతుందో!

కాని, చేసేదేమీ కన్పించలేదు.

''ఒరే రావుడూ, నీకిచ్చిన వెయ్యి రూపాయలూ పెట్టి కవితకు గొలుసు చేయించరా'' అని రైలెక్కే ముందు రాంబాబుకు చెప్పి వెళ్దామని నిర్ణయించుకున్నాను. కాని ...

రాంబాబు నాకా అవకాశాన్ని కూడా కల్పించలేదు.

ముందుగానే రిజర్వ్ చేయించిన ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో నన్ను కూర్చోబెట్టి ''పిన్నిని అడిగేనని చెప్పు బాబాయ్!'' అన్నాడు.

## మనవి

మా కార్యాలయానికి వచ్చే కథలు, కార్టూన్లు యిచ్చేవారుకూడా వాటితో పాటు తగినన్ని తపాలాబిళ్లలంటించిన స్వంత చిరునామాగల కవరు వుంచడం మంచిది. వాటిని తిరిగి చేతికి అందివ్వడం సాధారణంగా జరుగదని మనవి. సం.

నేననుకున్నది చెప్పాలని అనుకుంటుండగానే ''ఇప్పుడే వస్తా బాబాయ్! ఇదిగో ఈ పుస్తకం పట్టుకొనివుండు'' అంటూ హడావిడిగా ఎక్కడికో వెళ్లేడు.

రైలు బయలుదేరే టైమైంది. గంట కొట్టేరు. గార్డు విజిల్ వూది, పచ్చజెండాను విదిలించాడు. రైలు కదిలింది. రాంబాబు రానేలేదు. ఇంకా వస్తాడనే ఆశతో నేను ప్లాట్‌ఫారం పైకి చూస్తూనేవున్నాను. కాని రాంబాబు రాలేదు.

''ఎందువల్ల రాలేదో ఏమో'' అనుకుంటూ నిరాశతో కూర్చుని అప్రయత్నంగా చేతిలోవున్న పుస్తకాన్ని తిరగేస్తుంటే అందులోనుంచి ఒక కవరు నా వళ్లో పడింది.

దాని పైన నా అడ్రసే వుంది. కవరు చివర్న చింపి లోపలి ఉత్తరం బయటకు తీశాను. ఆ ఉత్తరానికి డ్రాఫ్ట్ ఒకటి జత చేయబడి వుంది. లాల్చీ జేబులో నుండి కళ్ళజోడు తీసి తగిలించుకుని ఉత్తరం చదవటం ప్రారంభించాను.

''బాబాయ్! నీ ప్రయత్నానికి అడ్డు తగిలి నీ మనసుకు బాధ కల్గించినందుకు క్షమించు. నాకు తెలుసు నీవే ప్రయత్నం మీద వచ్చావో. మనుమరాలికి ఏ నగో, నట్రో చేయిద్దామని వెయ్యిరూపాయలు అప్పుతెచ్చావ్ అవునా? నీ పరిస్థితులన్నీ నే నెప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నాను. ఆర్థికంగా ఇబ్బందుల్లో వుండి కూడా నీ దొడ్డగుణాన్ని, అలవాట్లను మాత్రం నీవు మర్చిపోలేదు.''

''జీవితంలో ఎంతగానో నీకు రుణపడి వున్నాను బాబాయ్! అందుకని యింకా నా కుటుంబానికై నీచే ఖర్చుపెట్టించకూడదనుకున్నాను. మీ చల్లని మనసులలో మాకు చోటుంది. అంతే చాలు బాబాయ్! మమతానురాగాలు చాటుకోవాలంటే పెట్టుపోతలు తప్పనిసరికాదు బాబాయ్! పైగా ... చూశావ్ కదా కవితకు ఎన్ని ఆటవస్తువులున్నాయో, ఎన్ని రకాల దుస్తులున్నాయో? యిక నగలంటావా, చిన్నపిల్లలకు నగలుంగటం సిటీలలో ఎంత ప్రమాదమో నీకు తెలుసు. అలాంటప్పుడు కవితకై నీవు ఖర్చుచేయటం అనవసరం కదూ! నీ ప్రయత్నానికి ప్రత్యక్షంగా అడ్డుచెప్పి నిన్ను ఒప్పించే నేర్పు లేక, అవసరమని చెప్పి నీదగ్గర వున్న డబ్బంతా తీసుకుని అది ఖర్చుకాకుండా ఆపగలిగేను. నా ఈ పన్నాగం లక్ష్మికి కూడా చెప్పి ఆమె తోడ్పాటు కూడా తీసుకున్నాను. నీనుండి తీసుకున్న డబ్బుతో ఆరోజే నీ పేర డ్రాఫ్ట్ తీసుకున్నాను. అది ఈ కవరులోనే వుంది. ఇంటికి వెళ్లి చేసిన అప్పు తీర్చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను. ట్రైన్ బయలుదేరేలోపల నీవు డబ్బు విషయం ప్రస్తావిస్తావని అనుమానించి, నీకా అవకాశం కల్గించకుండానే ట్రైను బయలుదేరేవరకూ ప్లాట్‌ఫారంపై ఉండదల్చుకోలేదు. చదువు చెప్పించి, నా కాళ్లమీద నేను నిలబడేలా చేసిన నీ ఔదార్యాన్ని - బ్రతికినన్నాళ్లూ స్మరించుకునే --

నీ, రాంబాబు''